విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, జూన్ 2024

వైభవంగా కుర్లపల్లయ్య స్వామి ఊరేగింపు..

విశాలాంధ్ర-రాప్తాడు: ధర్మవరం మండలం ధర్మపురి గ్రామంలో వెలసిన భక్తుల ఆరాధ్య దైవం శ్రీ కుర్లపల్లయ్య స్వామివారిని మండల కేంద్రం రాప్తాడులో సోమవారం రాత్రి, మంగళవారం సాయంత్రం కురుబ కులానికి చెందిన పామాల వంశస్థులు వైభవంగా ఊరేగించారు. రాప్తాడుకు చెందిన పామాల కిష్టప్ప, లక్ష్మి దంపతులు తమ ఇంటి ఇలవేల్పు అయిన శ్రీకుర్లపల్లయ్య స్వామి వారిని రాప్తాడుకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని రాప్తాడుకు తీసుకురావడంతో కాపులు ప్రత్యేకంగా ఆలంకరించి భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేశారు. భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం సాయంత్రం గ్రామంలో కాపులు భక్తిశ్రద్ధలతో స్వామిని ఊరేగించారు. ఊరేగింపు వేడుకలను తిలగించేందుకు మండలంతో పాటు ఇతర గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో రాప్తాడు వీధులు జనసంద్రం అయ్యాయి. యువతులు, మహిళలు ప్రతి ఇంటి నుంచి స్వామివారికి నీటి బిందెలతో నీళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆర్ఐఓను వెంటనే సస్పెండ్ చేయాలి

కార్పొరేట్ విద్యాసంస్థలు తొత్తుగా మారారు..
ఐక్య విద్యార్థి సంఘం నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-జెఎన్‌యుపి: కార్పొరేట్ విద్యాసంస్థలు తొత్తుగా మారుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ విద్యార్థి సమైక్య, పిఎస్ఐవి ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ఐఓ ఆఫీస్ ముందు ధర్నా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ ని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘం నాయకులు నిరసనను వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సురేష్ పీఎస్ఐవి, జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.. కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల విద్య మాఫియాగా మారిందన్నారు. జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్న ఫీజుల కన్నా ఈ సంవత్సరం 50 శాతం ఫీజులు పెంచారు. కళాశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు వేల రూపాయలకు విక్రయిస్తున్నారు ఈ విషయాలు తెలిసిన అధికారులు ఆర్ఐఓ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇష్టారాజ్యంగా అపార్ట్మెంట్లో కళాశాలను ప్రారంభిస్తూ కళాశాల భవనంలో ఏమాత్రం అనుమతులు లేకోకపోయినప్పటికీ ఫీజులు పట్టిక కానీ ఇతర మౌలిక వసతులు కల్పిచకున్నా ఆర్ఐఓ నిద్రమత్తులో ఉన్నారని ఆరోపించారు. ఒక్కొక్క విద్యార్థికి 8వేల నుంచి రూ.15000 కేవలం పాత పుస్తకాలకే వసూలు చేస్తున్నారని, ఫీజులో 50 శాతం ఫీజు ముందుగానే చెల్లిస్తే కళాశాలలో అనుమతిస్తున్నారని పేర్కొన్నారు. కానీ కళాశాలలో ఎక్కడ కూడా ఫీజులకు సం.. పట్టిక ఉంచడం లేదని, జేఈఈ మెయిన్స్,ఐఐటి,కోస్పార్క్ వంటి కోర్సులు పేర్లు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు దండుకుంటున్నారని పేర్కొన్నారు. అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై కలెక్టర్ , ప్రత్యేక ఫీజులు నియంత్రణ కమిటీ అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సార్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న కళాశాల దగ్గరికి చేరుకున్న ఆర్ఐవో సిబ్బంది కళాశాలకు అకౌంటెంట్ గదికి తాళం వేసి సీజ్ చేశారు.

నారాయణ కళాశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని సమాచారం ఉన్నప్పటికీ విద్యార్థి సంఘా లకు మేము వస్తాము అని చెప్పి కొంత దూరం వరకు వచ్చి.. ఆర్ఐఓ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హనుమంతు, నరసింహ యాదవ్,అంజి, వెంకటరమణ నాయక్, ఉమా,వంశి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు,శివా,చంద్ర, సోము, పీఎస్ఐవి నాయకులు లక్ష్మీపతి నాయక్ విద్యార్థి నాయకులు హరీష్,ఆనందు,బాబు, నవీన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఇళ్ళ స్థలాలు ఇచ్చి మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలి
- ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు వేతనాలు ఇవ్వాలి.
- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్‌కు వినతి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి వేతనాల పెంపుపై ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకుపోతానని స్థానిక సమస్యలు అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు రోజు రోజుకూ పెరిపోతున్నాయని, గత ప్రభుత్వం కార్మికుల మధ్య చీలికతెచ్చి పారశుద్ధ్య కార్మికులకు ఒక వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు ఒక వేతనం ఇచ్చిందన్నారు. పారి శుద్ధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు కూడా సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు ఇంటి బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇంటి స్థలం ఇచ్చి మున్సిపల్ కాలనీలు ఏర్పాటుచేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు బకాయి ఉన్న 2011సం, ఈపిఎఫ్ వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయించాలన్నారు. మున్సిపల్ స్కూల్ స్వీపర్స్, వాచ్మెన్లను ఫుల్టైమ్ వర్కర్లగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా సమితి సభ్యులు నాగరాజు, వేణుగోపాల్, శివకృష్ణ, కుళ్ళాయ్‌రెడ్డి, రఫీ, ఎర్రప్ప, అసేన్, రామాంజనేయులు, పక్కీరప్ప, లక్ష్మీ, నాగభూషణం పాల్గొన్నారు.

ప్రకృతిని సంరక్షించుకుందాం

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: ప్రకృతి విపత్తులను సంరక్షణకు మొక్కలే ఆధారమని.. పిరమిడ్ ధ్యాన యోగా గురువు శ్రీ హనుమంతు, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవ సంస్థ అధ్యక్షుడు టీవీ ఒడ్డి పేర్కొన్నారు. మంగళవారం పర్యావరణ పరిరక్షణకు పచ్చి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలుష్యం వల్ల కరువు కాటకాలు, ప్రకృతి విపత్తులు, ఉష్ణోగ్రత ప్రభావంతో జీవకోటి ప్రాణులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రు. ప్రాణవాయు రక్షణకు ప్రతి ఒక్కరు చేదోడుగా నిలిచి.. మొక్కల సంరక్షణవైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మస్తానప్ప, లక్ష్మీదేవి మురళి కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల ఫీజులపై కలెక్టర్‌కు నివేదిక

విశాలాంధ్ర–జేఎన్టీయూపీ: కార్పొరేట్ విద్యాసంస్థలు నిరుపేదలు, రోజువారి కార్మికులు, మధ్యతరగతి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు. అంగడి సరుకు కేంద్రంగా కార్పొరేట్ విద్యాసంస్థల పాఠశాలలు మారిపోయాయి. కన్నీరు తెప్పిస్తున్న ప్రవేశాల ఫీజులు ధరలు, ఆకాశాన్ని తాకిన పుస్తకాలు, దుస్తులు, బూట్లు, టై, అన్ని మావద్దే తీసుకోవాలనే నిబంధన, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు పేరుతో తల్లిదండ్రులు గుండెలలో భయాందోళన నెలకొంకొంది. అనంతపురం జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు, పుస్తకాల ధరలు, దుస్తులు కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతపు ఒత్తిడిపై విశాలాంధ్ర వివరణ కోరగా.. జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి వాస్తవాలను విషయాలను నివేదిక కలెక్టరుకు అందజేశామని డీఈఓ బి.వరలక్ష్మి తెలిపారు. కలెక్టర్ మార్గదర్శకాలు అనుసరించి ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు పాఠశాల ఫీజులపై కోర్టులో కేసులు ఉన్నందున జోక్యం చేసుకోలేం తెలిపారు.

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వేలం ఆపాలి...

విశాలాంధ్ర– ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన దాదాపు 50 మంది నిరుపేద దళిత రైతులు గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దేవాలయ భూములను దేవాదాయ శాఖ అధికారులు వేలం వేయడానికి నిర్ణయించారని దీనిని తక్షణమే ఆపాలని దళిత గిరిజన హక్కులు సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మినుగా గోపాల్, సిపిఐ పార్టీ వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, మరియు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండలో దేవాదాయశాఖ గ్రూప్ టెంపుల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వర స్వామి, సుంకులమ్మ దేవాలయము ఈశ్వర దేవాలయం ఆంజనేయ స్వామి దేవాలయాలకు సంబంధించిన భూములను రూ.5 వేలు కౌలు చెల్లించి సాగు చేసుకుంటున్నారని అలాంటప్పుడు అధికారులు ఎందుకు వేలం పాటలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు తక్షణమే వేలం పాటలను ఆపాలని, సాగు రైతులకే తిరిగి భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పొట్టి పాడు గ్రామ కౌలా రైతులు, దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ సేన రాష్ట్ర నాయకులు బి.రమేష్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర నాయకులు మధుబాబు రాము,ఎమ్మార్పీఎస్ నాయకులు ఉరవకొండ ఎల్లన్న పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర–జెఎన్టియుపి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు పేర్కొన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాట్లాడుతూ.. కాకినాడలో జులై 8 9,10న జరుగునున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5045 పోస్టులను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి, జిల్లా కోశాధికారి హనుమంతు జిల్లా, ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్, వెంకట్ నాయక్, ఆంజనేయులు, వంశీ పాల్గొన్నారు.

మాకు న్యాయం చేసే వారే లేరా!

- మా డబ్బులు లీడర్, ఆర్పీ తినేశారు..
- మహిళా సంఘం సభ్యులు మొర

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని శ్రీనివాసపురం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం పక్క కాలనీ కి చెందిన ఏసు సంఘం మహిళలు తమ పొదుపు సంఘంలోని డబ్బులు లీడర్ మౌనిక రాణి, ఆర్పి ముంతాజ్ వాడుకుని తిన్నది. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన తమకు న్యాయం చేయడం లేదని తమను ఆదుకునే వారే లేరా అని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ దాదాపు ఐదు సంవత్సరాల కిందట యేసు సంఘం సభ్యులమైన మేము సిఓ ఉమాదేవి ఆర్పి ముంతాజు, ముంతాజ్ తమ్ముని భార్య లీడర్ మౌనిక రాణి అందరూ కలిసి దాదాపు 5లక్షలు రూపాయలు లోను మంజూరు చేయించారు. మంజూరు చేయించిన తర్వాత తాము పది మంది సభ్యులము నెలకు 2,200/- రూపాయల చొప్పున సంఘం లీడర్ మౌనికాకు ప్రతినెల పొదుపు, రుణము డబ్బులు బ్యాంకులో చెల్లించమని దాదాపు పది నెలలు చెల్లించాము. కానీ 10 నెలల తర్వాత తమకు లోన్, పొదుపు డబ్బులు బ్యాంకులో చెల్లించలేదని తమకు తెలిసింది. ఈ విధంగా దాదాపు రెండున్నర లక్ష రూపాయలు ఆర్పి ముంతాజు, ముంతాజ్ తమ్ముని భార్య సంఘం లీడర్ మౌనిక రాణి వాడుకొని తిని బ్యాంకులో చెల్లించలేదు. మీరు బ్యాంకులో డబ్బులు చెల్లించకుండా తినడంతో తమ సంఘం బ్యాంక్ అకౌంట్ బ్లాక్ లిస్టులో పడిపోయింది. మేము బ్యాంకు అకౌంట్లో డబ్బులు చెల్లించడమే తప్ప, తిరిగి మేము డబ్బులు తీసుకునే దానికి వెసులుబాటు లేకుండా బ్యాంక్ అధికారులు చేశారు. తాము ఎంత చెల్లించిన వడ్డీ లేకే సరిపోతుంది. అంతేకాకుండా జగనన్న ఆసరా డబ్బులు కూడా మేము ఒక్క రూపాయి తీసుకోలేదు అన్నారు. ప్రస్తుతం మా గ్రూపులో వితంతు పెన్షన్ తీసుకునేవారు ఉండడంతో పెన్షన్ ఆ బ్యాంక్ అకౌంట్ లో పడడంతో వితంతు పెన్షన్ తీసుకోవడానికి కూడా లేకుండా ఉందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాల నుండి సిఓ, సీఎంఎంలు మారుతున్నారు. కానీ అప్పటి అధికారులకు ప్రస్తుతం సిఓ కృష్ణ, సీఎంఎం తులసి, మున్సిపల్ కమిషనర్ కు, పోలీస్ స్టేషన్ కూడా వెళ్లి ఫిర్యాదు చేశాం. కానీ తమకు ఎలాంటి న్యాయం చేయకుండా, మీరే ఆర్పి, లీడర్ సంఘం సభ్యులు అందరు కలిసి పరిష్కారం చేసుకోండి అని ఉచిత సలహాలు ఇస్తున్నారు. రుణం మంజూరు చేసినప్పుడేమో ప్రతి అధికారి సంతకం లేనిది రుణం మంజూరు కాదు. రుణం చెల్లించకుంటే ఎందుకు రుణం చెల్లించలేదని అధికారులు ప్రశ్నిస్తారు. కానీ తమ డబ్బులు ఆర్పి, లీడర్ వాడుకొని తిన్నారని ఫిర్యాదు చేస్తే, మీరే మాట్లాడుకోండని సలహాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం. మెప్మా అధికారులంతా కుమ్మక్కై తమకు న్యాయం చేయలేదు అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వేలం ఆపాలి...

విశాలాంధ్ర–ఉరవకొండ: వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన దాదాపు 50 మంది నిరుపేద దళిత రైతులు గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దేవాలయ భూములను దేవాదాయ శాఖ అధికారులు వేలం వేయదానికి నిర్ణయించారని దీనిని తక్షణమే ఆపాలని దళిత గిరిజన హక్కులు సాధన సమస్య వ్యవస్థాపక అధ్యక్షులు మినుగాగోపాల్, సిపిఐ పార్టీ వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, మరియు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండలో దేవాదాయ శాఖ గ్రూప్ టెంపుల్ అధికారికి వారు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వర స్వామి, సుంకలమ్మ దేవాలయం ఈశ్వర దేవాలయము ఆంజనేయ స్వామి దేవాలయాలకు సంబంధించిన భూములను ఐదువేల రూపాయలు కౌలు చెల్లించి సాగు చేసుకుంటున్నారని అలాంటప్పుడు అధికారులు ఎందుకు వేలంపాటలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే వేలంపాటలను ఆపి సాగు చేసుకుంటున్నా రైతులకే తిరిగి భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్టిపాడు గ్రామ కౌలూ రైతులు, దళిత సంఘం నాయకులతో పాటు అంబేద్కర్ సేన రాష్ట్ర నాయకులు బి. రమేష్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర నాయకులు మధుబాబు రాము,ఎమ్మార్పీఎస్ నాయకులు ఉరవకొండ ఎల్లన్న పాల్గొన్నారు.

డయేరియా నివారణ చర్యలు చేపట్టండి

జిల్లా ఇంచార్జి వైద్యాధికారి సుజాత

ప్రభుత్వ ఆసుపత్రి రోగులను పరామర్శిస్తున్న జిల్లా వైద్య బృందం

విశాలాంధ్ర–ఉరవకొండ : ఉరవకొండ ప్రాంతంలో విజృంభిస్తున్న డయేరియా నివారణకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి సుజాత తెలిపారు. నాలుగు రోజులుగా ఉరవకొండ ప్రాంతంలో డయేరియా కేసులు పెరగడంతో వైద్యం కోసం రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న జిల్లా అంటువ్యాధుల నివారణ వైద్య బృందం మంగళవారం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా రోగులను వారు పరామర్శించారు. డయేరియా రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల్లో డయేరియాపై అవగాహన కల్పించాలన్నారు. కలుషితమైన నీటిని తాగకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పరిసరాల పరిశుభ్రత పై కూడా ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. డయేరియా కేసులు పెరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య బృందం మండలంలోని రాచర్ల, సెక్షన్ పల్లి గ్రామాల్లో కూడా పర్యటించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రవికుమార్, జిల్లా వైద్య బృందం అధికారులు వేమారెడ్డి, ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ ఎల్లోజీ, డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక శాఖ మంత్రికి ఐజేయు జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర–ఉరవకొండ : ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజేయు జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ ఏపీఐడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు ,ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్య క్షుడు యేచూరి శివ, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్ కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పంట కాలువలోకి దూసుకెళ్లిన పాఠశాల ఆటో..

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర–బొమ్మనహాల్ : మండలంలోనిఉంతకల్లు గ్రామ సమీపంలోని ఒక పాఠశాల ఆటో పంట కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎవరికీ ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. ఉంతకల్లు గ్రామానికి విద్యార్థులు ఉద్దేహల్‌లో ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన ఆటోలో మంగళవారం వెళ్లారు. తిరిగి సాయంత్రం 4 గంటలకు పాఠశాల వదిలిన తర్వాత ఇంటికి తిరుగు ప్రయాణంలో ఉంతకల్లు క్రాస్ వద్ద వేగంతో వస్తూ పంట కాలువ లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం జరగడంతో డ్రైవర్ ఆటోని అక్కడ వదిలేసి పరారైనట్లు స్థానికులు తెలిపారు. ఈ ఆటలో దాదాపు 25 మంది విద్యార్థులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం ఎవరికి జరగకపోవ డంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు ఊపిరి పిలుచుకున్నారు. ఈ ప్రైవేటు పాఠశాలకు చెందిన ఆటో గతంలో కొళగనహళ్లి వద్ద ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయండి

-జనసేన రాప్తాడు ఇంచార్జి సాకే పవన్ కుమార్

విశాలాంధ్ర–రాప్తాడు: నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసేలా అధిక నిధులు మంజూరు చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను రాప్తాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి సాకే పవన్ కుమార్ కోరారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆయన మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్ళ వైసీపీ హయాంలో రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని, ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి చర్చించి వాటికి పరిష్కారాలను త్వరలోనే మన కూటమి ప్రభుత్వంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలను కలుస్తానని తెలియజేశారు.

గొంతెండి పోతోంది సారూ..

- నెలరోజులకు ఒక్కసారి కూడా నీరివ్వడం లేదు..
- ఉరవకొండ ఇంద్రానగర్ వాసులు ఆందోళన

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ ఇంద్రానగర్ కాలనీలో నెల రోజులకు ఒకసారి కూడా తాగునీటిని అధికారులు సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ ఆ కాలనీ నివాసులు మంగళవారం స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మహిళలు మాట్లాడుతూ నెలరోజులు అవుతున్న తాగునీటిని సరఫరా చేయకపోతే తాగునీటి కోసం తాము ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. పాలకులు, అధికారులు నిర్లక్ష్యం కారణంగా పట్టణంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే కాలనీకి తాగు నీటిని సరఫరా చేయాలని కోరారు. తాగునీటి సరఫరా అధికారులు మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకులలో నీటి కొరత వల్ల సరఫరాలో ఆలస్యం అవుతోందని, నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

మాదిగల ఆత్మగౌరవ కవాతు జయప్రదం చేయండి

విశాలాంధ్ర –యాడికి: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జూలై 7వ తేదీన వరంగల్ వేదికగా జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలని జి.నరసింహులు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి ఆవరణలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులతో జి.నరసింహులు మాదిగ,ఎస్.సూర్యుడు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తాడపత్రి నియోజకవర్గ కోఇన్చార్జ్ ఎం.పీ పుల్లయ్యమాదిగ,తాడిపత్రి టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజారత్నం మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందా కృష్ణ మాదిగ 1994 నుండి మాదిగ, మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తూ మాదిగ జాతికి మాదిగ ఉపకులాలకు దేశ నలుమూలల గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుండె జబ్బు చిన్నారుల కోసం, వితంతువులు, వికలాంగుల, రక్షణకై ఎన్నో పోరాటాలు చేశారని, జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చి కూటమి అభ్యర్థులు గెలుపులో కీలకపాత్ర పోషించడం జరిగిందని ఇలా చెప్పుకుంటూ పోతే మంద కృష్ణ మాదిగ జాతి కోసం చేసిన మరెన్నో సేవలు ఉన్నాయన్నారు.మాదిగ అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి సూచికగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి జులై 7 తేదీకి 30 ఏళ్ళు పూర్తి కాబోతున్న సందర్భంగా వరంగల్ వేదికగా జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతుకు యాడికి మండలంలోని మాదిగ ,మాదిగ ఉపకులాల సభ్యులు అత్యధికంగా తరలివచ్చి జయప్రదం చేయలని కోరారు. కార్యక్రమంలో ఎం.నారాయణస్వామి, సీనియర్ నాయకులు టైలర్ పుల్లయ్య, ఆటో ప్రసాద్, ఆటో రామంజి, తదితరులు పాల్గొన్నవారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, జూన్ 2024

లేవలేని వృద్ధున్ని ఆదుకోండి..

- కుటుంబానికి సమాచారం అందించినా.. స్పందన కరువు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో దాదాపు 85 సంవత్సరాలు వయస్సు కలిగిన గంగయ్య అనే వృద్ధుడు లేవలేని పరిస్థితుల్లో ఉన్నాడు. మనసున్న మారాజులు ఆయన్ను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కడప జిల్లా పులివెందులకు చెందిన గంగయ్య కొన్ని సంవత్సరాల కిందట కుటుంబ కలహాల వల్ల ధర్మవరానికి వచ్చాడు. అప్పటినుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం బయట ఉన్న ఓ చిన్న టీ కొట్టులో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. తదుపరి గంగయ్య కొద్ది రోజులుగా పూర్తి అనారోగ్యంతో లేవలేని పరిస్థితిలో ఉండిపోయాడు. టీ కొట్టు నడుపుతున్న ప్రకాష్ అతనిని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో కొంతమంది వ్యక్తుల సహాయంతో అక్కడ పెట్టించాడు. అయితే తహసీల్దార్ కార్యాలయంలో పనుల కోసం వచ్చే ప్రజలు ఆయన అవస్థ చూసి అయ్యో పాపం అంటూ నిట్టూరుస్తున్నారు. అంతేకాకుండా లేవనేని పరిస్థితులో ఆయన మలమూత్రాలు కూడా అక్కడే చేసుకోవడంతో దుర్వాసన కూడా వెదజల్లుతోంది. ఈ సమాచారాన్ని పులివెందులలో గల వృద్ధుని కుటుంబ సభ్యులకు తెలిఎనా ఎవరూ స్పందించడం లేదు. గంగయ్య ప్రాణం పోయేలా ఉందని, స్థానికులు తెలుపుతున్నారు. ఈ సమాచారాన్ని వన్ టౌన్ పోలీసులు కూడా స్థానికులు తెలిపారు. ఈ వృద్ధుని ఈ స్థితికి తెచ్చిన కుటుంబ సభ్యులపై అధికారులు కానీ, స్వచ్ఛంద సంస్థలు కానీ చర్యలు తీసుకొని, గంగయ్య ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. మానవతా విలువలు పడిపోయేలా సమాజంలో ఆగుపడడం దురదృష్టకరం, బాధాకరమని పలువురు తెలుపుతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఇంటి పరిసరాలతో పాటు వీధులను శుభ్రంగా ఉంచుకోవాలి
- ఇంటి ఆహారం మాత్రమే తీసుకోవాలి
- దోమల నివారణ చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ రాముకుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రజలందరూ కూడా సీజనల్ వ్యాధుల పట్ల తప్పక అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవాలని మంగళవారం మునిసిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేస్తూ ప్రస్తుతం జిల్లాలో డయేరియా అనే వ్యాధి వ్యాపిస్తోందని, డయేరియా అంటే వాంతులు, బేదులు అధికంగా కావడం అని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఇంటిని కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. బయట పెట్టే తొట్టిలో నీరు నిల్వ ఉండరాదని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలనే తెలిపారు. తాగునీటిని వేడి చేసి, చల్లార్చి ,తాగాలని తెలిపారు. బయట ఫాస్ట్ ఫుడ్ను తినే అలవాటును చాలా తగ్గించుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి అని, లేనియెడల అనారోగ్యం చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే భుజించడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంతవరకు ఇంటిలోని ఆహారాన్ని మాత్రమే తినేలా అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలు తాయని, ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల సలహా సూచనలు తప్పక అమలు చేయాలని తెలిపారు. దోమల నివారణ పై దోమతెరలు వాడుట, వేపాకు పొగను వేసుకొనుట లాంటివి చేసినప్పుడు అనారోగ్యాలు దరిదాపున చేరవు అని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలలో డయేరియా కేసులు ఉండడం జరుగుతోందని, సంబంధిత వైద్యులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఇప్పటికే తాము పట్టణంలోని పలు వార్డులలో పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టిని సాధించడం జరిగిందని తెలిపారు. ఏ వార్డులోనైనా సరే చెత్తాచెదారం ఉన్న యెడల పురపాలక కార్యాలయానికి సమాచారాన్ని అందించిన, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. బేదులు, వాంతుల వల్ల కలిగే ప్రాణనష్టాన్ని ఆపుకోవాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓఆర్ఎస్‌ను తప్పక తీసుకోవాలని , జింక్ కార్నర్ తో ఇప్పుడు నీళ్ల విరోచనాలు మటుమాయం అవుతాయని తెలిపారు. విరోచనాలు మొదలైన వెంటనే ఓఆర్ఎస్ ను సాగించాలని తెలిపారు. కుటుంబంలోని చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన శ్రద్ధను తప్పక కనబరచాలని తెలిపారు. కావున పట్టణంలోని 40 వార్డుల ప్రజలు అనారోగ్యం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, పట్టణ ప్రభుత్వ ఆసుపత్రులలోనూ విరి వెంటనే వైద్య చికిత్సలు పొందాలని వారు సూచించారు.

ఎన్నికల్లో పనిచేసిన వాటికి డబ్బులు చెల్లించండి ...

విశాలాంధ్ర-ధర్మవరం: సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరఫున 56 రోజులు పాటు నిర్విరామంగా కష్టపడి ఎన్నికల విజయవంతం కావుటకు మా వంతు కృషి చేయడం జరిగిందని ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ వారు తెలిపారు. అనంతరం వారు ఎన్నికలు మే 13 పూర్తి అయ్యిందని, అంత కాకుండా జూన్ నాలుగవ తేదీన ఫలితాలు కూడా రావడం జరిగిందని, మరి మేము పని చేసిన డబ్బులు ఇవ్వడానికి అధికారులు నుండి స్పందన రాక పోవడం దారుణమన్నారు. మా విధులను పగలనకా, రాత్రనకా పనిచేయడం జరిగిందని, మా గోడును ఇదివరకే అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడం మరింత బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తాసిల్దార్ రమేష్ కు తెలియజేసిన, ఫలితం లేదని, గత కొన్ని రోజులుగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తున్న వారి జాడ కనపడలేదని మండిపడ్డారు. తహసీల్దార్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని బాధను వ్యక్తం చేశారు. కనీసం ఎప్పుడు ఇస్తారు అన్న విషయం కూడా అధికారులు తెలియపరచకపోవడం ఏమనుకోవాలో మాకే అర్థం కాలేదని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల విధులకు మా టూవీలర్లకు తామే సొంత డబ్బుతో పెట్రోల్ వేసుకొని, విధులను విజయ వంతం చేశామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే తాము పని చేసిన రోజులకు డబ్బులను సత్వరమే చెల్లించాలని కోరారు.

జట్కా స్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్త శుభ్రం చేసిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణంలో అతి ముఖ్యమైన మెయిన్ బజార్లో జట్కా స్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్తను ఎట్టకేలకు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు పూర్తి దశలో తొలగించారు. పట్టణ ప్రజలు, వ్యాపారులు, ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడలో ఉన్న సత్య కుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ రాముకుమార్ వెంటనే శుభ్రం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులను జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేస్త్రి, పారిశుధ్య కార్మికులు మెయిన్ బజార్ జట్కా స్టాండ్ సమీపంలోని చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ పౌడర్‌ను వేశారు. కొన్ని నెలలుగా అక్కడ చెత్తాచెదారం దుర్వాసన ఉండడంతో పందులు అధిక సంఖ్యలో అక్కడే ఉండేవని కాలనీవాసులు తెలుపుతున్నారు. ఎట్టకేలకు తమ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి జోక్యం చేసుకొని శుభ్రం చేయడం పట్ల పట్టణ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.

తప్పిపోయిన వృద్ధురాలిని కుమారుడి చెంతకు చేర్చిన ఆర్పీఎఫ్ రైల్వే పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం : అన్నమయ్య జిల్లా తాటి గుంటపాల్యానికి చెందిన 60 సంవత్సరాల రెడ్డమ్మ నాలుగు సంవత్సరాల క్రిందట రైలులో తప్పిపోయింది. ఈ విషయాన్ని కుమారుడు గురు శేఖర్ ఈనెల 24వ తేదీన ధర్మవరం పోస్టులో ఆపరేషన్ డిగ్నిటీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే ఆర్‌పీఎఫ్ బోయకుమార్ మాట్లాడుతూ ఇదే రోజు ఆర్పీఎఫ్ పోలీసులు ఈ కేసును చేదించడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారని, రైలు నెంబర్ జీరో 07656 తిరుపతి-గుంతకల్ ప్యాసింజర్‌లో తన తల్లి తప్పిపోయిందని ఫిర్యాదు చేయడం తో ఏఎస్ఐపిఎఫ్ వెంకటరావు తన సిబ్బందితో కలిసి ధర్మవరం రైల్వే స్టేషన్ వద్ద రైలు వచ్చే సమయానికి రావడం జరిగిందన్నారు. తదుపరి ఆ రైలు నుండి ఓ మహిళను రెడ్డమ్మగా గుర్తించి 24వ తేదీ ధర్మవరం పోలీస్టేషన్లో అప్పగించా మన్నారు. తన తల్లి నాలుగు సంవత్సరాల క్రితం కుటుంబ సభ్యులకు చెప్ప కుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందన్న గురుశేఖర్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫొటోను ఆధారంగా రెడ్డమ్మను పోలీసులు పట్టుకున్నారు. నాలుగేళ్ల తర్వాత తన తల్లి రెడ్డమ్మ కనబడడంతో ఆనందంతో కుమారుడు ఆనందంతో పొంగి పోయాడు. ఆర్‌పిఎఫ్ అధికార, సిబ్బంది బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి...

జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోజాతీయ రహదారుల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయో సమీ క్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ సంబంధిత అధికారులు హాజరయ్యారు. బుక్కపట్నం మండలంలో2 ప్యాకేజీ కింద బుక్కపట్నం పట్టణంలో కొంత భూమి, పుట్టపర్తి మండలంలోని పుట్టపర్తి, ఏనుములపల్లి, బ్రాహ్మణపల్లి, పల్లి, కప్పల బండ, జగరాజు పల్లి, పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూభూ నష్టపరిహారం తీసుకొనుటకు కొరకు రైతుల వద్ద గల ఆధారములతో మరియు బ్యాంకు వివరాలతో రైతులకు నోటీసు అందజేయాలని తెలిపారు. అవార్డు ద్వారా లబ్ధి పొంది రైతు పేరు, సర్వే నెంబరు, విస్తీర్ణం, మొత్తం, రిమార్క్కుల జాబితాను సిద్ధం చేయాలని నివేదికలు సిద్ధం చేసుకోవా లని అధికారులను ఆదేశించారు. ఒడిసి మండలంలోని గాజుకుంట్లపల్లి నందు జాతీయ రహదారుల నిర్మాణ పనులు పరిశీలించారు.

ఎమర్జెన్సీ సమయం దేశ చరిత్రలో ఒక చీకటిపాలన..

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు జియం శేఖర్

విశాలాంధ్ర-గోరంట్ల: ఇందిరా గాంధీ అధికార దాహానికి 1975 వ తేదీ అర్ధరాత్రి ఎమర్జెన్సీ విధించి దేశంలో చీకటి పాలనకు తెరలేపారని బిజెపి జిల్లా అధ్యక్షులు జీ. యం శేఖర్ అన్నారు.ఎమర్జెన్సీ వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం గోరంట్లలో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన ప్రసంగించారు, కేవలం ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ కోర్టు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసేవిధంగా నాటి కాంగ్రెస్ వ్యవహరించిన తీరును దేశ ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకించారని అన్నారు, నాటి చీకటి పాలన ను వ్యతిరేకించిన వాజపేయి, జయప్రకాశ్ నారాయణ, ఎల్ కే. అద్వానీ లాంటి ఎందరో విపక్ష నాయకులను, లక్షలాది మంది ప్రజలను అరెస్టు చేసి అనేక రోజులు జైలులో ఉంచిన ఇందిర ప్రజాస్వామ్యాన్ని అణచివేసిందని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పౌర హక్కులు పూర్తిగా హరించి వేయబడ్డాయన్నారు, పత్రికా స్వేచ్ఛను పరిమితం చేసారని, ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ రాజ్యాంగేతర శక్తిగా అవతరించి అధికారం చెలయించాడని అన్నారు. ఈ సందర్భంగా నాటి ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న కెంపుల లక్ష్మీనారా యణ నాటి పరిస్థితులను వివరించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఆయనకు జిల్లా అధ్యక్షులు జీ.యం శేఖర్‌ను ఘనంగా సన్మానం చేసారు. కార్యక్రమంలో జిల్లా సంయోజక రమణమూర్తి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భక్తవత్సలం, బిసిరెడ్డి, లెక్చరర్ శ్రీనివాసులు, బిజెపి నాయకులు మేదర శ్రీనివాసులు, ఈశ్వర్‌రెడ్డి, శంకర్ రెడ్డి, ముంతాజ్, లక్ష్మీదేవి, రామాంజనేయులు, హరీష్, లక్ష్మీనారాయణ, కాచర్ల హరీష్ పాల్గొన్నారు.

వేరుశనగ పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కోడపగానిపల్లి, తిరుమల దేవరపల్లి, గ్రామాల పరిధిలోని వేరుసెనగ పంట పొలాలను శాస్త్రవేత్తలు ఎం జాన్సన్, కోఆర్డినేటర్ కె రామసుబ్బయ్య, పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వేరుశనగ పంట 15 రోజుల నుండి 50 రోజులు పంటగా ఉన్నదని, ఈ పంటలో రసం పీల్చే పురుగులు ఉన్నాయని వీటి నివారణకు మోనోకోటపాస్ పిచికారి చేయాలన్నారు వేరుశనగ సాగు చేసే రైతులు కచ్చితంగా విత్తన శుద్ధి చేయాలన్నారు, ఎకరానికి 20 కిలోల యూరియా, నూరు సూపర్ ఫాస్ట్ కిలోల సూపర్ ఫాస్ట్, 33 కిలోల పొటాష్ ఎరువులను, వాడాలన్నారు.

నూతన ముఖ్యమంత్రి అయినా చుక్కల భూముల సమస్య పరిష్కరిస్తారా ?

సీపీఐ నాయకుడు చల్లా శ్రీనివాసులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడైనా మండలంలో దీర్ఘకాలంగా నెలకొన్న చుక్కల భూముల సమస్యల ను ఇకనైనా మీరైనా పరిష్కరించండి అని, సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా ఉన్న మీరు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని భూములు అన్యా క్రాంతం కాకుండా చేయడంలో భాగంగా 1954 ముందు మంజూరు కాబడిన కొన్ని పాత పట్టా భూములను కూడా కొన్ని నెలలపాటు 22ఏ నిషేధిత జాబితా చట్టంలో చేర్చడంతో చాలా భూములకు రెవిన్యూ రికార్డుల్లో చుక్కలు విధించబడి రిజిస్ట్రేషన్ కాకుండా నిలిచిపోవడంతో సంబంధిత రైతులు అప్పట్లో చాలా ఇబ్బంది పద్దారని ఆయన తెలిపారు, ఈ పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తిరిగి అదే ఏడాది చివరిలో అప్పటి రెవిన్యూ శాఖ మంత్రి కే ఈ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిషేధిత జాబితా చట్టాన్ని సవరించి చుక్కల భూముల పరిష్కరించాలని, అప్పటి సీఎంగా మీరు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారని, కాగా ఈ జీవో జారీ అయిన కొద్ది నెలలకే అసెంబ్లీ ఎన్నికల రావడంతో ఇదే అదునుగా భావించి సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ నిషేధిత జాబితా చట్టం సవరణ కార్యక్రమం మూలనపడిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ నిషేధిత జాబితా చట్ట సవరణను పూర్తిగా పక్కన పెట్టడంతో చుక్కలు భూముల సమస్య నేటికీ కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చుక్కల భూముల సమస్య పరిష్కరించాలని తమన ఆదుకోవాలని గత ఐదేళ్లుగా రైతులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పదేపదే మొరపెట్టు కున్నా ప్రయోజనం లేకుండా పోయిందని విచారణ వ్యక్తం చేశారు.

జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

- రాష్ట్ర రైతు సంఘం నాయకులు అడపాల వేమ నారాయణ....

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయన సందర్భంగా కొత్త జిల్లాలకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు అడపాల వేమనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన లో భాగంగా నూతనంగా ఏర్పడిన జిల్లాలకు ప్రభుత్వ భవనాలు కరువయ్యాయన్నారు. ప్రస్తుతం పుట్టపర్తి సత్యసాయి జిల్లా లో ప్రభుత్వ కార్యాలయాలు లేవని సత్యసాయి ట్రస్టు దయాదాక్షణంతో సుమారు 100 వరకు ప్రభుత్వ కార్యాలయాలు సమకూర్చారని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం కూడా సత్యసాయి సంస్థకు చెందినది అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు పేదల భూములు ఆక్రమించి ఆ పార్టీ కార్యాలయాలు నిర్మించారని వాటికి దాదాపుగా రాష్ట్రం మొత్తం మీద వందల కోట్లు ఖర్చు చేశారని వాటిని ప్రస్తుత ప్రభుత్వం కూల్చకుండా ప్రభుత్వ భవనాలుగా వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న రాష్ట్ర రైతు సంఘం నాయకుడు అడపాల వేమనారాయణ

జాతీయ రెడ్ క్రాస్ చైర్మన్‌గా జీఎం శేఖర్

విశాలాంధ్ర- గోరంట్ల: శ్రీ సత్య సాయి జిల్లా జాతీయ రెడ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షునిగా జీఎం శేఖర్‌ను మరోసారి ఎంపికయ్యారు. ఈయన గత మూడు సంవత్సరాల నుండి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ గా విధులు నిర్వర్తిస్తున్నారు, ఆయన చేసిన సేవ కార్యక్రమాలు, తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని, మరోసారి జిల్లా చైర్మన్ గా జీఎం శేఖర్‌గా అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద గ్రామీణ ప్రజలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా లబ్ధి చేకూరిందని, బ్లడ్ డొనేటర్స్ ద్వారా సేకరించి నిరుపేద ప్రజలకు అందించి ఎంతోమందికి ప్రాణదానం చేసినట్లు ఈ రెడ్ క్రాస్ సంస్థ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తుందని విపత్తులు సంభవించినప్పుడు, అంటురోగాలు ప్రబలినప్పుడు, సంస్థ ప్రజలకు సేవ చేయడానికి సన్నద్ధమై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పరిగి: అనంతపురం నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరిగిన పారా జూనియర్, సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కొడిగేనహళ్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి టీ రితీష్ కుమార్ 64వ కేటగిరి 100 మీటర్స్ లో, ఏడవ తరగతి విద్యార్థి సాంబశివ లాంగ్ జంప్ లో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు ఇద్దరు విద్యార్థులు వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనబోతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్వి మురళీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రధానోపా ధ్యాయులు మురళీధర్ బాబు మాట్లాడుతూ జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో విజయం సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణం అని, వైజాగ్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని పాఠశాల కీర్తిని ప్రతిష్టలు ఇనుమడింప చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విజయోత్సవ ర్యాలీకి తరలిరండి

మండల టిడిపి నాయకులు పిలుపు



కుమార్ స్వామి, శ్రీనివాస్

విశాలాంధ్ర - అగళి : మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు విజయోత్సవ ర్యాలీని బుధవారం మడకశిర పట్టణం లో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 గంటలకు వాల్మీకి సర్కిల్‌లో ప్రారంభమైనా భారీ ర్యాలీ వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు.

మడకశిర ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా మడకశిరకు విచ్చేయుచున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజుకి స్వాగతం పలకడానికి మండలంలోని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, జెడ్పిటిసిలు, మాజీ జెడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కుటుంబ సాధికార సారథులు, ఐటీడీపి నాయకులు, సోషియల్ మీడియా కోఆర్డినేటర్ లు, తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విశాలాంధ్ర-గుడిబండ: టీడీపీ మండలాధ్యక్షుడు మద్దనకుంటప్ప మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గత సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా మడకశిర కు విచ్చేస్తున్న సందర్భంగా ర్యాలీలో గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు మాజీ జెడ్పీటీసీ లు మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, గుడిబండ అన్ని అను బంధ సంఘాల నాయకులు, సాధికార సారథులు, ఐటిడిపి నాయకులు, సోషియల్ మీడియా కోఆర్డినేటర్‌లు, టీడీపీ నాయకులు పాల్గొనాలని కోరారు

7న మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరం : జూలై 7న వరంగల్లో నిర్వహించే మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు బుదేప్ప, తాడ మర్రి రామాంజనేయులు గజ్జల రామాంజనేయులు మంగళవారం పిలుపునిచ్చారు. వారు పల్లె పాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాదిమందిగా ఈ కవాతులో పాల్గొని విజయవంతం చేసేలా సహకరిం చాలని తెలిపారు. కార్యక్రమంలో తాడిమర్రి రామాంజనేయులు, చిల్లవారిపల్లి శివయ్య, మల్లేనిపల్లివీర రామకృష్ణ, పూజారి పెద్దన్న, సుధాకర్, భావన, నాగేపల్లి బాబు నాగేంద్ర, గుడ్ సెట్ కొట్టాల రమేష్, సాకే నాగరాజు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవుకు రైతుల కృతజ్ఞతలు



విశాలాంధ్ర-ధర్మవరం : ఎన్నో ఏళ్లుగా ఉన్న విద్యుత్తు ట్రాన్సు ఫార్మర్ సమస్యను పరిష్కరిం చినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. దర్శనమల గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ పొలాల్లో విద్యుత్ ట్రాన్సుఫార్మర్ కోసం గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్నారు. విద్యుత్ అధికారులు ట్రాన్సుఫార్మర్ ఇచ్చినప్పటికీ విద్యుత్తు లైను అమర్చకపోవడం వల్ల రైతులు ఎంతో ఇబ్బందిపడ్డారు. ప్రజా ప్రతినిధులు, విద్యుత్ అధికారులు చుట్టూ ఎన్నోసార్లు రైతులు కాళ్ళరిగేలా తిరిగారు. ప్రస్తుత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి విద్యుత్‌శాఖ సీఎండితో మాట్లాడి ఆ రైతుల సమస్యను వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. తమ సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన మంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని యాదవ వీధిలో గల స్వయంభు వరసిద్ధి వినా యక గుడి పునర్నిర్మాణానికి దాతలు సహకారం అందిం చాలని మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు మాల గుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమణారెడ్డి, కోశాధికారి పిన్ను సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ తెలిపారు. గతంలో గుడి రెండున్నర సెంట్ల స్థలంలో ఉండేదని, స్థల ప్రభావం తక్కువగా ఉన్నందున 10 సెంట్లు అక్కడే కొనుగోలు చేశామని, 350 మంది ప్రస్తుతం దాతల సహాయ సహకారంతో రూ.3 కోట్ల అంచనాతో గుడి నిర్మాణపనులు జరుగుతున్నాయని, ఇప్పటికీ రూ.1.60 కోట్లు వివిధ దాతల ద్వారా ఆలయానికి అందాయన్నారు. గుడికి అదనపు స్థలం కోసం రూ.80 లక్షలు ఖర్చు చేశామని, సహకరిస్తే ఏడాదిలో పనులు పూర్తి చేస్తామన్నారు.

చతుర్ధ వర్ధంతి



మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు
మా భవిష్యత్తును నిర్మించిన మీ కృషి
మా మనస్సు ఎప్పటికీ నిలిచే ఉంటాయి..
కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి
మా భవితకు బంగారు బాటలు వేసి
అకాల మరణంతో అనంత లోకాలకు వెళ్ళిన
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ ఉప్పర నారాయణ గారు
తండ్రి: యు.వెంకటరమణప్ప, రొద్దం, సత్యసాయి జిల్లా

మీ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 26, జూన్ 2024

ఘనంగా బేవినహళ్ళి కరియమ్మకు జ్యోతుల ఉత్సవాలు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని నందరాజనపల్లి గ్రామంలో సోమవారం మంగళవారం రెండు రోజుల పాటు బేవినహళ్ళి కరియమ్మ దేవత ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని సోమవారం సాయంత్రం మేళ తాళాలతో మంగళ వ్యాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్రామానికి తీసుకువచ్చి పట్టంగా కూర్చోపెట్టారు. బేవినళ్ళి కరియమ్మ అమ్మవారి ని నందరాజనపల్లి గ్రామానికి తీసుకువచ్చి అమ్మవారికి ఘనంగా ఉత్సవాలు జరపడం అనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఇందులో భాగంగానే కరియమ్మ దేవిఅమ్మవారిని సోమవారం సాయంత్రం శిరా తాలూకా బేవినహళ్ళి నుండి మేళ తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు గా తీసుకువచ్చి గ్రామం పొలిమేరలో పట్టంగా కూర్చోబెట్టి పూజలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో జ్యోతులను అర్పించారు. ఈ జాతర మహోత్సవానికి మండలం లోని గ్రామ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద వినియోగం తోపాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

గురుకులమా.. చాకిరీ కేంద్రమా!

స్కూల్ సిబ్బందితో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రిన్సిపల్

ప్రిన్సిపల్ ఇంటికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న మూట

విశాలాంధ్ర-శింగనమల : ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం సిబ్బందిని నియమిస్తే ఆ సిబ్బందితో ప్రిన్సిపల్ తన స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్న తీరు బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చోటు చేసుకుంది. అక్కడి ప్రిన్సిపల్ సొంత పనులకు సిబ్బందిని వాడుకుంటున్నారని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఈ ప్రిన్సిపాల్ అవినీతి అక్రమాల పైన తల్లిదండ్రులు వెలుగులోకి తెచ్చినా కూడా ఎలాంటి చర్యలు తీసుకో లేదని జిల్లా అధికార యంత్రాంగంఅవినీతి ప్రిన్సిపాల్ కు అండగా జిల్లా డిసిఓ ఉండడం పలు అనుమానాలకు తావిస్తోందని ఈమెపై చర్యలు తీసుకోకుండా డి.సి.ఓ., అవినీతి ప్రిన్సిపాల్ ని వెనకేసుకోవడంలో ఆంతర్యమేమిటోనని విద్యార్థినుల తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారని, బుక్కరాయసముద్రం మండల పరిధి లోని కొర్రపాడు గ్రామ సమీపాన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అవినీతికి ఎక్కువ ప్రిన్సిపాల్‌కు తక్కువ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని, సెక్యూరిటీ మహిళలతోనూ పారిశుధ్య కార్మికులతోనూ తన తలలో పేలు చూపించుకుంటు సిబ్బంది తప్పు చెప్పిన పనులపై దుమ్మా కొట్టిస్తూ, అవినీతి అక్రమాలు చేస్తున్నదని ఇప్పటికే విద్యార్థులు తల్లిదండ్రులు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారని, స్కూల్లో నిత్యవసర వస్తువులను మూట కట్టుకొని రోజుకు కొన్నితీసుకెళుతున్నదని సమాచారం ఈ ఫోటోలలో గమనిస్తే నిత్యావసర వస్తువులు మూట కట్టినవి కూడా విపులంగా కనపడతాయని, ప్రిన్సిపల్ విజయలక్ష్మి 2023 సంవత్సరంలో ఉరవకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు విద్యార్థులకు పెట్టే రేషన్ బియ్యం కూడా అక్రమంగా తరలిస్తుంటే అప్పుడున్నటువంటి జిల్లా డి.సి.ఒ., బాలాజీ నాయక్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని నిజాయితీగా వ్యవహరించి ఆమెను సస్పెండ్ చేశారని, తర్వాత ప్రిన్సిపాల్ తనకున్న పలుకుబడితో సస్పెన్షన్ ఎత్తివేయిం చుకొని తిరిగి కొర్రపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారని ఈమె ఎక్కడికి వెళ్లినా తన వైఖరి మార్చుకోకుండా అవినీతికి అలవాటు పడిన ప్రిన్సిపాల్ గా ముద్ర పడిందని, ఇటువంటి వారిపై జిల్లా అధికారులు సమగ్రమైన విచారణ చేపట్టి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చిత్రావతి నది ఒడ్డున వ్యర్థాలు..

- పట్టించుకోని అధికారులు..

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్యసాయి నడయాడిన చిత్రావతి నది పరివాహక ప్రాంతాన్ని స్థానికులు వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం వదిలేయడం పట్ల భక్తులు పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. చిత్రావతి సుందరీకరణ కోసం, నది మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్‌కు ప్రభుత్వం సుమారు 15 కోట్ల వరకు వ్యయం చేసింది. నది పరివాహక ప్రాంతంలో పర్యాటకులను అహ్లాద పరిచే విధంగా అభివృద్ధి చేయాలని ఒకవైపు ప్రభుత్వం అధికారులు రాజా ప్రతినిధులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నరు. మరోవైపు స్థానికులు తమ ఇండ్లలోని వ్యర్థాలను నది ఒడ్డున పారవేయడం జరుగుతోంది. పుట్టపర్తి కి వచ్చే దేశ విదేశీ భక్తులు పర్యాటకులు చిత్రావతి నదిని పవిత్రంగా భావిస్తూ స్వచ్ఛందంగా నది పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. వారు ఒకవైపు శుభ్రం చేస్తుంటే స్థానికులు కొందరు రాత్రి కి రాత్రే చెత్తాచెదారం పారవేస్తున్నారు. నదీ పరివాహకంలో వ్యర్థాలు వల్ల నదికి దగ్గరలో నివాసం ఉంటున్న ప్రజలు పారిశుధ్యంలోపించి అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వ్యర్థాలను వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

డయేరియా నివారణకు చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో డయేరియా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఈఓఆర్డి చంద్రమౌళి రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగారంగయ్య తెలిపారు. మంగళవారం మోపిడి గ్రామాన్ని సందర్శించి చర్యలు చేపట్టామని తెలిపారు. పారిశుద్ధ్య చర్యలు పైప్‌లైన్లను పరిశీలించి ఓవర్ హెడ్ ట్యాంక్‌లను శుభ్రం చేయించామన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కూడా కల్పించామన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తాజా ఆహారం తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలోహెల్త్ సూపర్వైజర్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి రమణ వైద్య సిబ్బంది అనూష, ఆశాలు పాల్గొన్నారు.

బడి మానేసిన పిల్లలను బడిలో చేర్చండి

అధికారులకు డీఈఓ వరలక్ష్మీ ఆదేశం



విశాలాంధ్ర-తాడిపత్రి : బడి మానేసిన పిల్లలందరినీ నూరు శాతం బడిలో చేర్పించాలని డీఈవో వరలక్ష్మి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మునిసిపల్ హై స్కూల్ నందు మంగళవారం ఎంఈఓ నాగరాజు అధ్యక్షతన ఎంఈఓ, హెచ్ఎం, కేజీబీవీ ఎస్.ఓ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్ సెక్రటరీ, సిఆర్పిలకు విద్య, పాఠశాల విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా డీఈఓ వరలక్ష్మి డివైఈఓ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో బాధ్యతాయుతంగా పర్యటించి బడి మానుకున్న పిల్లలందరినీ బడిలో చేర్పించాలన్నారు. అలాగే బడికి రాణి పిల్లలు ఉన్న ఎడల వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి బడిలో చేర్పించాలన్నారు. ప్రతి విద్యార్థికి ఎప్పటికప్పుడు పంపిణీ అయ్యే విద్యార్థుల బ్యాగు, పుస్తకాలు తదితర కిట్టులను పరిశీలించి పంపిణీ చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటించాలన్నారు. అలాగే విద్యార్థులు మొక్కలను ప్రతిరోజు పరిశీలించే విధంగా వారికి సూచించాలన్నారు. పాఠశాలలోని పరిసరాలను, వంట గది, మల, మూత్ర కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఆదేశించారు.

రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయండి

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసేలా అధిక నిధులు మంజూరు చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను రాయదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి మంజునాథ్ గౌడ కోరారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆయన మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని మంజునాథ్ గౌడ కోరారు. ఈసందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి చర్చించి వాటికి పరిష్కారాలను త్వరలోనే మన కూటమి ప్రభుత్వంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు.

గుడిబండ పశువుల సంత వేలం..

ప్రభుత్వానికి రూ.45 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో ఏటా నిర్వహించే పశువుల సంత, ఎన్నికల కోడ్ ఉన్నందున మూడు మాసాలు ఆలస్యంగా (మంగళవారం) వేలంపాట వేశారు. అలాగే కూరగాయల సంత, దినసరి బస్టాండ్ కాంప్లెక్స్ కు వేలం పాట నిర్వహించారు. అందులో పశువుల సంత రూ. 41.5 లక్షల రూపాయలకు గుడిబండకు చెందిన శ్రీరామప్ప వేలం పాటలో అత్యధికంగా వేలంపాట దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచు కరుణాకర్ గౌడ్, ఈఓఆర్డి నాగరాజునాయక్ పూలమాలతో సత్కరించారు. అదే విధంగా కూరగాయల సంత రూ. ఒక లక్ష యనబై వేలకు పురుషోత్తం, దినసరి బస్టాండ్ ఒక్కలక్ష పది వేలకు రంగనాథ్ లు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బంగారమ్మ జడ్పిటిసి భూతరాజు, సర్పంచు కరుణాకర్ గౌడ్, ఈఓఆర్డీ నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శి ప్రకాష్, ఏఎస్ఐ చంద్రశేఖర్, అలాగే తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనాథ్, దుర్గేష్, మద్దనకుంటప్ప, జిల్లా ఎస్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ ఎంపిపి ఎల్.కె.నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఉరవకొండ: పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణ సమాజం లో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని చెట్లను నాటి వాటిని కాపాడుకోవడం ఎంతైనా అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మమత అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు బాగా కురుస్తున్న సమయం లో ప్రతి విద్యార్థి ఎక్కోడో ఒక చోట ఒక మొక్క నాటి దానిని సంరక్షిచే భాధ్యత తీసుకోవాలని ముఖ్యం గా అనంతపురం జిల్లాను ఎడారి కాకుండా చూడాలని దానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. ఒకేషనల్ సిరికల్చర్ అధ్యాపకులు ప్రసాద్ రెడ్డి, హమీద మాట్లాడుతూ చెట్లను నాటి వదిలేయకుండా వాటిని ప్రతి ఒక్కరు ఒక చెట్టు ను దత్తత తీసుకొని కాపాడాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శివప్రసాద్, ఖాదర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

డయేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని శ్రీదరగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం డయేరియా ',మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ కుమార్ రాజు, గీత భార్గవి మాట్లాడుతూ దాదాపు 800 కోట్ల ప్రపంచ జనాభాలో 17.64 లక్షల మంది ఏటా డయేరియా వ్యాధిగ్రస్తులు అవుతున్నారని, 5 సం"లోపు చిన్నారులు ఎక్కువగా డయేరియా వ్యాధికి గురవుతున్నారని, జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ద్రావణంతో నయం చేయవచ్చని తెలిపారు. ఈఓఆర్డీ దేవదాస్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, తాగునీరు మురికి నీటితో కలుషితం కాకుండా చూడాలని, క్లోరినేషన్ చేయాలని, ఈగలు వాలిన ఆహారపదార్థాలు తినరాదన్నారు. ఎంపిఎచ్ ఈఓ శివప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులకు ఆహారం తినిపించేటప్పుడు చేతులు పరిశుభ్రంగా చేసుకోవాలని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు, నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు లోకేష్, శివన్న, సూపర్వైజర్లు ఉమాదేవి,విజయ భారతి, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎంఈఓలు ఈశ్వరప్ప, రమాదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నేను బడికి పోతా కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 13నుంచి జూలై 12 వరకూ మండలంలో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికారులు సర్వే చేపట్టి 6-14ఏళ్లలోపు బడి బయట పిల్లలను గుర్తించి బడుల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ సుబ్బరాజు, ఈఓఆర్డి చంద్రమౌళి అన్ని పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

అత్యవసర పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు, ఉద్దేహాళ్ గ్రామాల సమీపాలలో అత్యవసర పనులను వేగవంతం చేయాలని హెచ్చెల్సీ ఈఈ రమణారెడ్డి అన్నారు. మంగళవారం హెచ్చెల్సీ కాలువ 119, 112 కి.మీ. వద్ద దెబ్బతిన్న యూటీ ఛానళ్లను గండిపడిన కాలువ గట్టు అత్యవసర మరమ్మత్తు పనుల కింద రూ.50 లక్షల నిధుల మంజూరుకు ప్రతిపాదన పంపిన విషయం తెలిసిందే. వర్షాలు వస్తున్న నేపథ్యంలో నీరు వస్తే పనులు చేయడానికి ఇబ్బందులు కలుగుతుందని ముందస్తుగా యూటీ అండర్టన్నెల్ ఛానల్ కాలువ, గట్టుకు పడిన గండి పనులు నిర్వహిస్తున్నారు. ఈ పనులను ఈఈ రమణారెడ్డి పరిశీంచి పనులను వేగవంతం చేయాలని, నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 181 కి.మీ. వద్ద ఇంకా పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ఒకటి రెండురోజుల్లో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ మద్దిలేటి, జేఈ అల్తాఫ్ లు ఉన్నారు.

స్టాప్ డయేరియాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రం, పరిధిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం వైద్య అధికారులు అప్పయ్య, దేవరాజన్ శ్రీరామ్ కుమార్, పరమేశ్వర్‌లు స్టాప్ డయేరియా కార్యక్రమంపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఉధృత అతిసారా నియంత్రణ మాసోత్సవాల భాగంగా అతిసార వ్యాధి లక్షణాలు వాటి వల్ల కలిగే ఇబ్బందులు పరిణామాలపై తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ఓఆర్ఎస్ జింకు టాబ్లెట్ లు 14 రోజులు వాడడం వల్ల అతిసార వ్యాధి నియంత్రణ చేయడం సులభతరం అవుతుందన్నారు. చేతుల పరిశుభ్రత, దాని ప్రాముఖ్యతను తెలిపారు. సి.హెచ్.ఓ జుబేదా పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, రాయలచెరువు వైద్య సిబ్బంది సుమతి దేవి, ఎం సరోజమ్మ, జే. షబ్బీర్, సీ. సాయిలత,ఆరోగ్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నాయకుడు సిద్ధారెడ్డికి నివాళులు

విశాలాంధ్ర-ఉరవకొండ : వైసీపీ సీనియర్ నాయకులు కౌకుంట్ల సిద్ధారెడ్డికి వైసీపీ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు కొనకొండ్ల భీమిరెడ్డి నివాళులు అర్పించారు. సిద్ధారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమిరెడ్డి మంగళవారం కౌకుంట్ల గ్రామానికి వెళ్లి సిద్ధారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఒక నిజాయితీ కలిగిన నాయకుడిని వైఎస్ఆర్సిపి పార్టీ కోల్పోయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చిన్న ముస్తూరు ఎర్రిస్వామి, కౌకుంట్ల రామాంజనేయులు పాల్గొన్నారు.

రొళ్ల బస్టాండ్ సంత వేలంలో రూ.1,02,500 ఆదాయం...

విశాలాంధ్ర-రొళ్ల: రొళ్ల బస్టాండ్‌తో పాటు సంత వేలం పాట ద్వారా పంచాయితీకి రూ. 10,2500 సమకూరింది. మంగళవారం స్థానిక గ్రామ సచివాలయంలో రొళ్ల బస్టాండ్ తో పాటు సంతకు వేలం పాట నిర్వహించారు.రెండింటిని రోళ్ళ గ్రామానికి చెందిన శేఖర్ వేలం పాటలో రొళ్ల బస్టాండ్ ను రూ. 60,000 వేలుకు సంతనూ రూ. 42500 కు వేలం పాటలొ పాడి దక్కించుకున్నట్లు ఈ.ఓ.ఆర్.డి కృష్ణప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,నాయకులు నాగేష్ రంగారెడ్డి,శశికుమార్ ప్రసన్నకుమార్,నాగేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోండి...

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు రూరల్ : అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహణతో తల్లిదండ్రులకు అవగాహన పెరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి పేర్కొన్నారు.గౌరాపురం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిడిపిఓ వరలక్ష్మి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందించాలన్నారు. అలాగే ప్రతి చిన్నారి అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కూడా పెంచాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షమీం,వెంకట నరసమ్మ, పార్వతమ్మ, సునందమ్మ, సుకన్య, ప్రమీలమ్మ,వసంతమ్మ పాల్గొన్నారు.

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు..

విశాలాంధ్ర-యాడికి: మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియల కార్యక్రమం మంగళవారం నిర్వహించారని ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాడపత్రి మండల పరిధిలోని చిన్న పడమల గ్రామంలోని కొట్టాలు కాలనీలో నిర్వహించే చింతా నాగేంద్ర అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మృతుడికి పిల్లలు లేకపోవడంతో యాడికి ఫౌండేషన్ వారికి సమాచారం ఇచ్చారని తెలిపారు.సమాచారం తెలుసుకున్న వెంటనే అందుబాటులో ఉన్న సభ్యులు యాడికి నుంచి చిన్న పడమల గ్రామానికి వెళ్లి అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేశారు. అంత్యక్రియల కార్యక్రమం చేయడానికి బంధువులే వెనకాడుతున్న సమయంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవ ఎనలేనిది అని చింతా నాగేంద్ర భార్య ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అంత్యక్రియల కార్యక్రమంలో చందగాని ధృవనారాయణ, సాయివరపు నాగరాజు, కావలి సుధాకర్ (వెంకటాం పల్లి) కాంతమ్మ, సిద్దనాథం రాంబాబు పాల్గొన్నారు.

గ్రంథాలయం పరిశీలన

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే శాఖా గ్రంథాలయాన్ని మంగళవారంజిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆదివారం గ్రంథాలయంలో చోరీ జరగా ఆమె తనిఖీ చేసి వాటిని పరిశీలించారు. ఏ ఏ సామగ్రి పోయిందని అధికారులతోనూ పాఠకులతో ఆరా తీశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారికే జయరాం, అటెండర్ వెంకట రమణ పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో బీసీ విద్యార్థులకు సీట్లు పెంచండి...

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం నందు బిసి కులాలకు చెందిన విద్యార్థులకు వసతి గృహమునందు బీసీ విద్యార్థులకు సీట్లు మంజూరు చేయాలని, విద్యార్థులు వీరి తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులు గ్రామాల నుండి కూడేరు జడ్పీహెచ్ ఎస్ స్కూల్‌కు చదువు కోసంరావడం పోవడం కష్టతరంగా ఉన్నదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి బీసీ విద్యార్థులకు ఎస్సీ హాస్టల్ సీట్లు పెంచాలని కోరారు.

సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్ : మండల కేంద్రంలో మంగళవారం రైతు భరోసా కేంద్ర సిబ్బందికి, రైతులకు, పంటల సాగు యాజమాన్య పద్దతులపై వ్యవసాయ అధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా, పుట్టపర్తి రైతు శిక్షణ కేంద్రం అధికారి అబ్దుల్ అలీ, రైతులకు, రైతు భరోసా కేంద్రం సిబ్బందికి పంటల సాగు, సేంద్రీయ ఎరువులు వాడకం, రసాయన ఎరువుల వాడకం, క్రిమిసంహారక మందులను డ్రోన్‌తో పిచికారి వివరించారు.

ఘనంగా టీడి కిట్టు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నల్లమాడ : మండలం కేంద్రంలోని వైఎస్సార్ సీపీ నాయకులు టీడి కిట్టు (క్రిష్ణసుమన్ రెడ్డి) జన్మదిన వేడుకలను కిట్టు సోదరుడు మాజీ సర్పంచ్ టీడి కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ఎన్డీఆర్ఎఫ్ బృందాల చే మాక్ డ్రిల్



విశాలాంధ్ర-పెనుకొండ : ఎన్డీఆర్ఎఫ్ బృందాలచే మండల పరిధిలో ఉన్న గొల్లపల్లి రిజర్వాయర్లో మంగళవారం మాక్ డ్రిల్ 2024-25 సంవత్సరానికి సంబంధించి వరదలు విపత్తుల నివారణ కోసం కేంద్ర బృందాలచే మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ప్రకృతి విపత్తులలో ప్రజలకు తక్షణ సాయం కొరకు ఎన్టీఆర్ బృందాలు ఎప్పుడూ ముందుగా ఉంటాయని గతంలో ఎన్డిఆర్ఎఫ్ బృందాలు చూపించిన ధైర్య సాహసాలు, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పోలీస్ అధికారులు పెనుకొండ రెవెన్యూ అధికారులు ఫైర్ డిపార్ట్మెంట్ మెడికల్ డిపార్ట్మెంట్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకి టీచర్ అభ్యర్థులకు డీఎస్సీ మెటీరియల్ పంపిణీ..

విశాలాంధ్ర-రాప్తాడు : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వాల్మీకి/బోయ సామాజిక వర్గానికి చెందిన డీఎస్సీకి సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతీయువకులకు మోడల్ పరీక్ష నిర్వహించడంతోపాటు ఉచిత మెటీరియల్ పంపిణీ చేస్తామని వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్‌సీ అక్కులప్ప, ప్రదాన కార్యదర్శి ఎ. చైతన్య కుమార్, కోశాధికారి జి.పవన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం త్వరలో మెగా డీఎస్సీ విడుదల చేయనున్న నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత (టెట్), ఉపాధ్యాయ నియామక పరీక్షకు ప్రిపేరవుతున్న, శిక్షణ పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత విద్యా సంవత్సరం డీఈడీ, బీఈడీ ఉత్తీర్ణత పొందిన వారికి కూడా ఈ అవకాశం ఇస్తున్నామన్నారు. మోడల్ టెస్ట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను, ఫోన్ నంబరును 94407 74519, 83090 90406 వాట్సాప్ నంబర్లకు పంపాలన్నారు.

నాయకుని పల్లి గ్రామానికి రేషన్ దుకాణం కేటాయించండి

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండలం నాయకులపల్లి గ్రామానికి ప్రభుత్వ చౌక ధరల దుకాణ కేంద్రం కేటాయించాలని గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గతకొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం ప్రతినెలా నాయకునిపల్లి గ్రామస్తులు పుట్లూరు మండల కేంద్రానికి ఒకటిన్నర కిలోమీటర్ల దూరంవచ్చి రేషన్ సరుకులు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధులు, వికలాంగులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా విన్నపాన్ని మా బాధలను ఆలకించి నాయకుని పల్లె గ్రామానికి రేషన్ షాప్‌ని కేటాయించాలని కోరారు. మా గ్రామంలో 100కు పైగా రేషన్ కార్డులు ఉన్నాయని అందువలన నాయకుని పల్లి గ్రామంలోనే రేషన్ సరుకులు సరఫరా చేయాలని సోమవారం పుట్లూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జున స్వామి కి గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.